నేడు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరు కానున్న ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్

మహబూబాబాద్ రూరల్, జూన్ 1 : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఈ వేడుకలకు కలెక్టరేట్ ఆవరణలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రూ నాయక్ హాజరై జాతీయజెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఉదయం 8.30 గంటలకు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళి, 9 గంటలకు కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ జాతీయ జెండా ఆవిష్కరణ, 9.05కు తెలంగాణ సాంగ్, 9.10కు ఉపన్యాసం, 9.30గంటలకు పాఠశాల విద్యార్థులతో కల్చరల్ పోటీలు, 9.45కి రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం, 10 గంటలకు జిల్లాలో పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం ఉంటుందని వివరించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేస్తాం

మహబూబాబాద్ రూరల్, జూన్ 1 : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించనున్నట్లు మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ మాలతి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, అందులో భాగంగా గ్రామ గ్రామాన తొలుత ఎంపిక చేసిన రైతులకు ఈ విత్తనాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నాణ్యమైన విత్తనాలను రైతులు సాగుచేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తయిన విత్తనాన్ని గ్రామంలో తోటి రైతులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా గ్రామాల్లో విత్తన స్వయం సమృద్ధి సాధిస్తారని తెలిపారు.

మెడికల్ దందాకు ఆమె అండదండలు

- తొర్రూరులో గుట్టుగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు
- మెడికల్ షాపులపై చర్యల్లేవు
- కాలం చెల్లిన మందులు లభించినా అంతే
- మెడికల్ షాపుల యజమానులతో రహస్య భేటీపై అనుమానాలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నిర్మల హాస్పిటల్ మెడికల్ షాపులో తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ (ఫైల్)

తొర్రూరు, జూన్ 1 : మండలంలోని మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి గుట్టుగా తనిఖీలు చేయడం, పలుమార్లు తనిఖీలు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు లేకపోవడం, కాలం చెల్లిన మందుల నిల్వ చేయడం, బిల్లుల నిర్వహణ సరిలేకపోవడాన్ని పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఓ మెడికల్ షాప్ యాజమాన్యం కాలం చెల్లిన మందులను తాగుబావిలో పడేయగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వెళ్లి పరిశీలించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని స్థానికులు తప్పుపడుతున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీల తర్వాత మెడికల్ షాప్‌ల యజమానులతో రహస్యంగా సమావేశాలు నిర్వహించడంపై అనుమానాలకు తావిస్తోంది.

నిబంధనల్లేవు.. చర్యల్లేవు

మండలంలో మెడికల్ షాపులు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నాయి. ఫార్మసిస్టుల నియామకాలు లేకుండానే నిర్వహిస్తున్నారు. కిరాణా షాపుల్లోనూ మందుల విక్రయం జరుగుతోందనే వాస్తవాన్ని అధికారులు గమనించడం లేదా! గమనించినా పట్టించుకోవడం లేదా! అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయాలు, అధిక ధరలకు అమ్మకాలు, నాసిరకం మందుల లభ్యత వంటివి ఎక్కువయ్యాయి. అయినా అధికారులు అటువైపు చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మెడికల్ షాపులపై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కాగా, కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రాథమిక వైద్యం చేయాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా డాక్టర్లలా వైద్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. వైద్యం ఫలిస్తే ఓకే.. లేకుంటే మరో చోటకు పంపిస్తున్నట్లు ప్రచారమవుతోంది. మందుల కోసం సమీప మెడికల్ షాపులకు పంపిస్తున్నారు. రెండు వైపులా సంపాదిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం తెలిసి కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా లావాదేవీల కోసం ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మెడికల్ షాపులపై సమగ్రంగా తనిఖీలు జరిపి, నిబంధనలు పాటించని వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి తీరుపై విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కిరాణా షాపుల్లో మందుల విక్రయాలను నిలిపివేయాలని, ప్రజారోగ్యాన్ని పట్టించుకునే వారిని నియమించాలని కోరుతున్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్య పటుత్వం

మహబూబాబాద్ రూరల్, జూన్ 1 : సైకిలింగ్‌తో ఆరోగ్య పటుత్వం ఏర్పడుతుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జ్యోతి అన్నారు. ఆదివారం పట్టణంలో అంతర్జాతీయ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూనియర్ కళాశాల నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైకిల్ తొక్కటం వల్ల స్ట్రెస్ తగ్గి ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. కాలుష్య రహిత సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. బాస్కెట్ కోచ్ కుమార్ స్వామి, రాంబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల స్థలం తమదని దౌర్జన్యం

కనీలు పాతడంతో ప్రశ్నించిన గ్రామస్తులు

కళాశాల మైదానంలో పాతిన కనీలు

నెల్లికుదురు, జూన్ 1 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంయుక్త మైదానం తమదంటూ కొందరు ఆదివారం కనీలు పాతారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు 40 ఏళ్లుగా కొనసాగుతున్న పాఠశాల, కళాశాల స్థలం తమదంటూ కనీలు పాతడం సరికాదని, ఈ భూమి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వారు అక్కడి నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు.

గుండెపోటుతో ఏఎస్సై మృతి

కృష్ణమూర్తి

కేసముద్రం, జూన్ 1: కేసముద్రం ఏఎస్సై మద్దెర్ల కృష్ణమూర్తి (58) ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. తోటి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కృష్ణమూర్తి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే సీపీఆర్ చేశారు. చికిత్స కోసం 108లో మహబూబాబాద్ తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మహబూబాబాద్ మండల కేంద్రానికి చెందిన అతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

జడ మల్లయ్య ఆశయాన్ని సాధించాలి

గార్ల, జూన్ 1: కామ్రేడ్ జడ మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రాత్రి గోపాలపురంలో జడ మల్లయ్య 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జడ సత్యనారాయణ, సక్రు, వీరభద్రం, మాధవరావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోనూ ఉపాధి హామీ పనులు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

మరిపెడ, జూన్ 1: మున్సిపాలిటీలోనూ ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పురపాలక సంఘం పరిధిలో నిర్వహించి సంఘం సమావే శంలో మాట్లాడుతూ ఈనెల 8న తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ కురవి మండల కేంద్రంలో ఉపాధి కూలీలకు మస్టర్లు వేయకుండా, డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు కార్మికులకు కల్పించడంలో అధికారుల వైఫల్యం చెందుతున్నారని అన్నారు. ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజూ రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి మరగాని బాలకృష్ణ, ఉడుగుల లింగన్న, వీరేందర్ అంజి, రవి, పున్నయ్య, వీరన్న పాల్గొన్నారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'

కురవి, జూన్ 1: ఉపాధి కూలీలకు మస్టర్లు వేయకుండా, డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం మండల మహాసభ నర్సింగం గుర్వయ్య అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన తొర్రూరులో సంఘం జిల్లా మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఉపాధి పనులను కూలీలకు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేశ్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, రమేష్, వీరన్న పాల్గొన్నారు. మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా నర్సింగం గుర్వయ్య, ప్రధాన కార్యదర్శిగా బసవ కొమురయ్యతోపాటు మరో 12 మందిని ఎన్నుకున్నారు.

తరగతికి ఒక టీచర్ ఉండాలి

మరిపెడ, జూన్ 1: విద్యార్థుల సంఖ్య 30 కంటే పెరిగితే ప్రతి ప్రీ ప్రైమరీ తరగతికి ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేశ్‌రెడ్డి, లింగాల మహేశ్‌గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత యూడైస్ సంఖ్య ఆధారంగా జూన్ 13వ తేదీలోగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో 60 మందికి ఇద్దరే టీచర్లు 90 మందికి మందికి ముగ్గురు టీచర్లు అని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఖచ్చితంగా ఒక తరగతికి ఒక టీచర్ చొప్పున ఐదు తరగతులకు ఐదుగురు, పూర్వ ప్రాథమిక తరగతి ఉంటే అదనంగా మరో ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు పెంచడానికి పీఆర్టీయూ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.

ఉత్తర్వులను విరమించుకోవాలి

నెల్లికుదురు, జూన్ 1: టీచర్ల సర్దుబాటుపై కలెక్టర్లకు అధికార మిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల రాజు, మంచాల సుధాకర్ ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఓ వైపు ప్రభుత్వం ప్రకటిస్తూనే మరోవైపు పాఠశాలల్లో టీచర్ల సంఖ్య కుదింపునకు ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తుండగా, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా టీచర్లను నియమించడం సరికాదన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి 1:30 కేవలం ఉన్నత పాఠశాలలకే పరిమితం చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యమవుతుందని తెలిపారు.

కేటీఆర్‌తో రాకేశ్‌యాదవ్

లండన్‌లో కేటీఆర్‌ను కలిసిన నూకల రాకేశ్

మహబూబాబాద్ రూరల్, జూన్ 1 : లండన్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మండలంలోని అమనగల్ గ్రామానికి చెందిన తెలంగాణ యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడు నూకల రాకేశ్ యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మరికొంత మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కేటీఆర్‌ను కలినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

మహబూబాబాద్ రూరల్, మే 1 : కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపి వేయాలని సీపీఐ మండల కార్యదర్శి తండా సందీప్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని అయోధ్యలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం హింస విధానం వీడి వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తోందని, సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి నిరుద్యోగాన్ని పెంచుతోందన్నారు. దేశంలో కార్మిక, వ్యవసాయ చట్టాలను నిర్వీర్యం చేసి నిరుపేదలను తీవ్ర ఇబ్బందులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో బండారి శ్రీను, మురళీ, వీరన్న, సారయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Hnk గోపాలపూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఈస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers cont : 8790501225 and 99499 12347.
NTW-337079

WANTED

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKER BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రెవెన్యూ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో గణేశ్

రెవెన్యూ సిబ్బందికి అవగాహన సదస్సు

మరిపెడ, జూన్ 1: భూభారతి చట్టంపై మరిపెడ, నర్సింహులపేట, దంతాలపల్లి, చిన్నగూడూరు మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బందికి ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తొర్రూరు ఆర్‌డీవో గణేశ్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించే భూభారతి చట్టంపై రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించి, అధికారులకు సూచనలు చేశారు. మరిపెడ, నర్సింహులపేట, దంతాలపల్లి, చిన్నగూడూరు మండలాల తహసీల్దార్‌లు కృష్ణవేణి, రమేశ్‌బాబు, మైబూబ్‌అలీ, సునీల్, డీటీ సుచిత్ర, సుధాకర్ నాయక్, ఆర్ఐలు శరత్‌చంద్రగౌడ్, అఖిల్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 1 : నకిలీ విత్తనాలను ప్రభుత్వం అరికట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ కోరారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసి నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, బీసీలకు 50శాతం సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బండ ఐలయ్య, సక్రు, యాకన్న, లింగన్న, దేవేందర్, వీరు పాల్గొన్నారు.

లారీ ఢీకొని నాలుగు గేదెలు మృతి

కురవి, జూన్ 1: లారీ ఢీకొని నాలుగు గేదెలు మృతిచెందిన ఘటన సీరోలు మండల కొత్తూరు(సీ) గ్రామంలోని గుజిలి తండా వద్ద 365 జాతీయ రహదారిపై ఆదివారం జరిగింది. కురవి నుంచి మరిపెడ వైపు వెళ్తున్న లారీ రోడ్డుపై వెళ్తున్న గేదెలను ఢీకొట్టింది. దీంతో నాలుగు గేదెలు అక్కడికక్కడే మృతిచెందగా, మరో గేదెకు తీవ్రగాయాలు అయ్యాయి. కురవి మండలంలోని మోద్దులగూడెం శివారు తండాకు చెందిన రైతు శ్రీరామ్‌కు చెందిన గేదెలుగా గుర్తించారు.

రైతులను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న జక్కుల యాకయ్య

నెల్లికుదురు, జూన్ 1 : పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తోందని ఏఐయూకేఎస్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి జక్కుల యాకయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆదివారం అఖిల భారత రైతు సంఘం మంగ ప్రథమ మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తెస్తామని చెప్పి రైతులను మోసం చేసి ప్రస్తుతం ముఖం చాటేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అరకొర రైతు భరోసా ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రైతులు వానకాలం పంటసాగుకు సిద్ధమవుతున్నారని, నాణ్యమైన సరిపడ ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నూతర కమిటీని ఎనుకున్నారు. మోషా, శ్రీను, వీరన్న, రవి పాల్గొన్నారు.

ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

డోర్నకల్, జూన్ 1: ఉరేసుకుని ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెరుమాండ్ల సంకీస గ్రామంలో ఆదివారం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ వెంకటనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముల్కలపల్లి ఇంద్రకుమార్(23) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. శనివారం కొండయ్య వ్యవసాయ బావి వద్ద చీరతో చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుడి అన్న శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తుప్పుపట్టిన గ్రామపంచాయతీ ట్రాక్టర్

- ఏడాదిగా నిలిచిన వాడకం
- పట్టించుకోని అధికారులు
- నారాయణపురంలో పారిశుధ్య లోపం

ఏడాదిగా వాడకపోవడంతో తుప్పు పట్టిన పంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ, ట్యాంకర్

బయ్యారం, జూన్ 1: మండలంలోని నారాయణపురం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఏడాది కాలంగా వినియోగించకపోవటంతో తుప్పు పట్టింది. గ్రామ పంచాయతీ పరిధిలో రేండెర్లగడ్డ, నారాయణ పురం, రామచంద్రాపురం గ్రామాల్లో సుమారు 150 కుటుంబాలు, 430 మంది జనాభా ఉంది. చెత్త సేకరించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.10లక్షల వ్యయంతో జీపీకి ట్రాక్టర్ కొనుగోలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏడాదిగా వాడకపోవటంతో ట్రాక్టర్, ట్యాంకర్, ట్రాలీ తుప్పు పట్టి పాడైపోతున్నాయి. ట్రాక్టర్ బ్యాటరీ మాయమైపోయింది. ట్రాక్టర్ వినియోగంలో లేకపోవటంతో గ్రామాల్లో చెత్త సేకరించడంలేదు. చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ రాక గ్రామస్తులు ఇంటి పరిసరాల్లోనే చెత్త పోస్తున్నారు. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు. గత ఏడాది చాలా మంది విషజ్వరాలబారిన పడ్డారు. పంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగంలోకి తేవాలని గ్రామ సెక్రటరీకి పలుమార్లు


బ్యాటరీ లేని ట్రాక్టర్

విన్నవించినప్పటికీ పట్టించుకోవటం లేదని, దీంతో ట్రాక్టర్ ఏడాది కాలంగా నిరుపయోగంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. మిషన్ భగీరథ నీరు రాని సమయంలో ట్యాంకర్‌ను వినియోగించడంలేదని, దీంతో ఎండా కాలంలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డామని ప్రజలు వాపోతున్నారు. పర్యవేక్షించాల్సిన ఎంపీవో ప్రత్యేక అధికారిగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారు. జీపీ ట్రాక్టర్ ఏడాదిగా పనిచేయకున్నా, పారిశుధ్యం లోపించినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలన సరిగా లేదని, అనేకమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎంపీవో చంద్రమోహన్‌ను వివరణ కోరగా ట్రాక్టర్ పనిచేయని విషయం తనకు తెలియదని, సెక్రటరీని అడిగి చెబుతానని తెలపటం గమనార్హం.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్
- టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత ప్రారంభం

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్/ డోర్నకల్ / కురవి/ గార్ల, జూన్ 1 : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల ప్రచార జాత ఆదివారం ప్రారంభమైంది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచార జాతా వాహనాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన టీచర్లు విద్యాబుద్ధులు నేర్పిస్తారని తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, మురళీకృష్ణ, యాకుబ్, హరి, వెంకన్న పాల్గొన్నారు. డోర్నకల్, కురవి, గార్లలో ప్రచార జాతను రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నారని వివరించారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీ, ప్రధాన కార్యదర్శి షేక్‌యాకుబ్, హెచ్ఎం బండి నరసింహ రావు, ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, శంకర్, వెంకట్రావ్, బుచ్చయ్య, జిల్లా కార్యదర్శి పీ మంజుల, మండల ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పీ లక్ష్మయ్య, బీ బాబు, ఏ రమ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు, మహేశ్, భిక్షపతి, తరుణ్, సీపీఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య, రాజు, గార్ల మండల అధ్యక్షుడు సుందర్ కుమార్, శ్రీనివాస్, భద్రూ నాయక్ పాల్గొన్నారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

తొర్రూరు/ కురవి/ గూడూరు, జూన్ 1: ఈనెల 3వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఆయా గ్రామ పంచాయతీల్లో లేదా రైతువేదికల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల వరకు జరుగుతాయి. భూ సమస్యలు ఉన్నవారు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తొర్రూరు మండలంలో 3న గోపాలగిరి, కొమ్మనపల్లి, 4న చర్లపాలెం, చింతలపల్లి, 5న కర్కాల, అమ్మాపురం, 6న చీకటాయపాలెం, ఖానాపురం, 9న హరిపిరాల, సోమారం, 10న గుర్తూరు, పత్తేపురం, 11న బొంతుపల్లి, జమస్తాన్ పురం, 12న మాటేడు, కంతాయపాలెం, 13న పోలేపల్లి, మడ